
# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యెహోషువ గ్రంథము

# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

6వ పాఠం నవంబరు 1-7

# లోపల శత్రువు

## సబ్బాతు మధ్యాహ్నము నవంబరు 1

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1పేతురు 1:4; యెహోషువ 7; కీర్తన 139:1-16; ఎజ్రా 10:11; లూకా 12:15; యెహోషువ 8:1-29.**

**కంఠతవచనం: "ఒకని ప్రవర్తన బట్టి, వాని క్రియల ఫలము చొప్పున ప్రతికారము చేయుటకు యెహోవా అను నేను హృదయమును పరిశోధించువాడను. అంతరింద్రియములను పరీక్షించువాడను" (యిర్మీయా 17:10).**

నిబంధనలో దాగియున్న లోతైన భావమును గూర్చి దానిని గైకొనిన యెడల సంభవించే అనేక దీర్ఘ కాలిక పరిణామములను గూర్చి ఇశ్రాయేలు జనాంగము ఒక దుఃఖకరమైన అనుభవము ద్వారా నేర్చుకున్న విషయాన్ని యెహోషువ 7లో మొదటిసారిగా పేర్కొనుట జరిగింది. ఇశ్రాయేలు ప్రజలు దేవునితో చేసుక్ను ఒడంబడికలో నిర్దేశించబడిన సూత్రములు విధేయతతో గైకొనిన యెడల వారికి అన్ని విషయాలలో విజయము సంప్రాప్తమగును. ఒకవేళ నిబంధనలోని సూత్రములకు అవిధేయులైన యెడల వారికి అపజయము సంభవించును. ఇశ్రాయేలీయుల సైన్యము విజయము సాధించాలంటే అది వారి సంఖ్యాబలము మీద గాని, యుద్ధ తంత్రములు లేక వ్యూహరచన మీద ఆధారపడి లేదు గాని, వారి యుద్ధములో వారితో ఉన్న దైవ సన్నిధి మీద ఆధారపడి యున్నది.

ఇశ్రాయేలీయులు బలవంతముగా వాగ్దాన దేశమును వారి స్వాధీనములోనికి తీసుకున్నప్పుడు, వారికి అతి ప్రమాదకరమైన శత్రువు వారికి వెలుపల ఉన్న కనాను దండులో లేరు గాని, వారి సొంత సాధారణ సైనికులు లేక సొంత జనులలోనే ఉన్నారనే కఠోరమైన పాఠమును నేర్చుకున్నారు. ఈ యెరికో పట్టణము యొక్క బలమైన ప్రాకారముల నుండి గాని, కనానీయులు ఉపయోగించిన అధునాతన సైనిక సాంకేతిక విజ్ఞాన శాస్త్రము ద్వారా తయారు చేయబడిన ఆయుధముల నుండి గాని ఇశ్రాయేలీయులకు బెదిరింపులు రాలేదు గాని, ఇశ్రాయేలీయుల దండులోని కొందరు వ్యక్తులు దేవుడిచ్చిన సూచనలను మూర్ఖముగా నిర్లక్ష్యము చేయుట వలన, వారే లోపల శత్రువులుగా పనిచేయుట వలన ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చెను.

ఇప్పుడు మనము పరలోకపు వారసత్వము కొరకు ఎదురుచూచుచుండగా, (1పేతురు 1:4; కొలస్స 3:24) మనము కూడా అటువంటి సవాళ్ళనే ఎదుర్కొనుచున్నాము. మనమిప్పుడు వాగ్దాన దేశము యొక్క పొలిమేర యొద్ద ఉండగా, ఈ సమయములోనే మన విశ్వాసము పరీక్షింపబడును. మనము కేవలము యేసుక్రీస్తుకు మాత్రమే సమర్పించుకొనిన యెడల మనకు విజయము లభించును.

– నవంబరు 8, సబ్బాతుదినమున ఈవారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **నవంబరు 2**

## నిబంధన ఉల్లంఘించబడెను

**యెహోషువ 7 చదువుడి. హాయి పట్టణ నివాసులు ఇశ్రాయేలీయులను ఓడించుటకు గల రెండు ప్రధాన కారణములు ఏమిటి?**

.................................................................................................

ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమంటే, ఈ వృత్తాంతమును చదివే వారికి ముందుగానే నేరము చేసి వాని పేరుతో సహా, యావెహ్, యెహోవ దేవునికి కలిగిన కోపమునకు గల కారణము కూడా తెలియపర్చబడినది. ఆకాను ఏవిధంగా నిబంధనను ఉల్లంఘించాడో దానిని వివరించుటయే గాక, అతని వలన యెహోషువకు, ఆ వృత్తాంతాన్ని చదివే వారికి మధ్య ఒత్తిడిని పెంచే విధముగా ఉన్నది. పాత నిబంధన గ్రంథములో యెహోషువ 7వ అధ్యాయము వంటిది ఉన్నప్పటికి 7వ అధ్యాయమునకు పద్య కావ్యమునకున్న లక్షణాలున్నవి. దాని మధ్యభాగములో ఇశ్రాయేలీయుల మొదటి ప్రయత్నములో "హాయి" పట్టణము ఎందుచేత జయింపలేకపోయారో అనే విషయానికి జవాబు అందులో చేర్చబడెను.

"హాయి పట్టణ వాసులు ఇశ్రాయేలీయులను ఓడించుటకు రెండు ప్రధాన కారణాలున్నవి. 'ఒకటి ఆకాను' యొక్క పాపము, రెండవది ఇశ్రాయేలీయులు వారి సొంత బలముపై వారికున్న అతి విశ్వాసము, ఆ రెండవ కారణమును బట్టి హాయి పట్టణముపై యుద్ధమునకు వెళ్ళకముందు యెహోవా దేవుని యొక్క చిత్తమేమిటో ఆయనను సంప్రదించి తెలుసుకొనకుండా అశ్రద్ధ చేయుట వలనను మరియు శత్రు సైన్యము యొక్క శక్తి సామర్థ్యము విషయములో సరియైన అవగాహన లేకపోవుట వలన హాయి పట్టణము మీద చేసిన యుద్ధములో ఇశ్రాయేలీయులు ఓడిపోయారు.

యెహోషువ 7:1; 11–13 ప్రకారము చూచినట్లయితే, శపితమైన దానిలో నుండి ఆకాను కొంత భాగమును తీసుకొని విశ్వాసఘాతుకముగా ప్రవర్తించినను, ఇశ్రాయేలు దేశమంతయు ఆకాను చేసిన చర్యకు బాధ్యత వహించవలసి వచ్చెను. నష్టము వాటిల్లెను. దేవుడు ఆకాను చేసిన పాపమును గురించి వివరిస్తూ దానియొక్క తీవ్రత 11వ వచనములో కనిపిస్తుంది. ఆ పాపము ఒక్కసారిగా పెరిగినది కాదు గాని, క్రమేణా ఇశ్రాయేలు జనాంగమంతటిలోను పేరుకుపోయి ఉన్న శాపముగా వర్ణించబడెను. ఆ సందర్భముగా వాడబడిన క్రియా పదము 'కూడా' లేక 'మరియును' 'ఇది' గాక (హెబ్రీ భాషలో గమ్' అనే పదములు ఆకాను ఒక్కడే కాదు, ఇశ్రాయేలీయులందరు నిబంధనను మీరుచున్నారనే భావము తెలియబడెను. పాపమును గురించి హీబ్రూ పదము 'గమ్' 5 రకాలుగా ఆజ్ఞను మీరుటను వివరిస్తుంది. 1. 'అబర్' ఆజ్ఞను మీరుట 2. నాశనము (ఖెరమ్) చేయబడవలసిన వస్తువులు తీసుకొనుట (లఖబ్) 3. దొంగిలించుట (గనబ్) 4. మోసము చేయుట (ఖఖష్) 5. దొంగిలించిన వస్తువులను (ఖెరమ్) వారి వస్తువులతో కలుపుకొనుట (సిమ్).

యావెహ్, యెహోవా దేవునికి మరియు ప్రజలకు మధ్య జరిగిన నిబంధన ప్రజలందరు ఒక్కొక్కరుగా చేసిన నిబంధనగా పరిగణింపబడెను. ఇశ్రాయేలీయులు ఎన్నిక చేయబడిన ప్రజలనియు ఒక్కొక్కరుగా ఆ దేశ ప్రజలుగా ఐక్యపరచబడినారనే భావము ఆ నిబంధనలో ఉన్నది. ఆ దేశ ప్రజలుగా ఏ ఒక్కరు పాపము చేసినను, మొత్తము జనాంగమంత చేసినట్లు సమాజమంతటి మీదికి పాప దోషము కట్టపెట్టబడును. యెహోవా చెప్పెను "ఇశ్రాయేలు ప్రజలు పాపము చేసిరి. నేను వారితో చేసిన నిబంధనను వారు మీరియున్నారు" (యెహోషువ 7:11).

**కొందరు వ్యక్తులు పాపము చేయుట వలన ఆ వ్యక్తికి చెందిన కుటుంబమంతా ఏవిధంగా శ్రమలు ఎదుర్కొనిరి? అట్టి సమాజము ఏవిధంగా ప్రభావితమవుతుంది? కొన్ని ఉదాహరణల గూర్చి ఆలోచించుడి.**

## సోమవారం నవంబరు 3

## ఆకాను యొక్క పాపము

**యెహోషువ 7:16-19 చదువుడి. దేవుడు మరియు ఆకాను ఈ ఇరువురుని గూర్చి ఆ మొత్తము కార్యక్రమము మనకు ఏమి చెప్పుచున్నది?**

..........................................................................................

నిబంధనను మీరిన వానిని గుర్తించి బహిరంగము చేయుటకు బదులు, దేవుడు ఒక క్రమమైన పద్ధతిలో ఒక కార్యక్రమమును నిర్వహించెను. దాని ద్వారా దేవుడు తన న్యాయమును మరియు కృపను బయలుపరచెను. ఇశ్రాయేలీయుల అపజయమును గూర్చి వివరించిన తరువాత, జనులను పరిశుద్ధ పరచమని చెప్పెను (యెహోషువ 7:13) ఒక క్రమమును అనుసరించి జరగనైయున్న ఈ కార్యక్రమమునకు కొంత సమయమును కేటాయించి, ఆకాను జరిగిన సంఘటన గురించి, ఆలోచించుకొని మారుమనస్సు పొంది తన పాపము ఒప్పుకొనే విధముగా అతనికి సమయము ఇవ్వబడెను. అదే రీతిగా తన కుటుంబమునకు కూడా (ఏమి జరిగినదో వారికి తెలిసియుంటే) అవకాశమును ఇచ్చి వారు ఆకాను వెంట ఉంటారో లేక కోరహు కుమారులు తన తండ్రితో పాటు నాశనమైపోకుండా తండ్రిని తిరస్కరించినట్లు ఆకాను కుటుంబమునకు నిర్ణయించుకొనే అవకాశము ఇవ్వబడెను.(సంఖ్యా 16:23-33; సంఖ్యా 26:11).

ఈ క్లిష్ట పరిస్థితిలో సమస్యకు పరిష్కారమునకు కనుగొనాలంటే అది ఇశ్రాయేలీయుల జనాంగములోనికి పాకి, వారికి నష్టము కలుగజేసినది. అందుచేత సామూహిక నేరముగా కాకుండా ఇశ్రాయేలు జనాంగమంతటి నుండి, ఆ కుటుంబములో ఉన్న వ్యక్తుల వరకు గుర్తించుట జరిగింది. ఈ విధముగా నేరస్తుని కనుగొనుట మాత్రమే కాక, అతనికి సంబంధించిన నిరపరాధులైన బంధువులు విడువబడిరి. ఆకాను చేసిన రహస్య కార్యములకు సాక్షియైన దేవుడే స్వయముగా కలుగజేసుకొని న్యాయవిధానమును చాలా జాగ్రత్తగా అమలుపరచెను.

ఈ వృత్తాంతమును చదివినవారు, దేవుడు ఆకానును గుర్తించే కార్యక్రమమును అనుసరించిన విధానము ద్వారా, కొంత ఆందోళనకు గురైయుందురు. ఆకాను చేసిన నేరమును ఎవరు చేసారో తెలియకుండా ఉంటుందని ఆశించిన వారికి అది తెలిసిన తరువాత ఆశ్చర్యము కలుగుటలో ఇబ్బందేమున్నది? దేవుని కనుదృష్టిని దేనినైనను ఎవరు, మరుగు చేయగలరు? (కీర్తన 139:1–16; 2దినవృ 16:9) ఒక మనుష్యుని హృదయములో ఏమి దాగియున్నదో ఎవరికి తెలుసు? (1సమూ. 16:7; యిర్మీయా 17:10; సామె. 5:21).

యెహోషువ ఆకానును పిలిచి మాట్లాడిన విధానమును పరిశీలించుట చాలా ప్రాముఖ్యము. 'నా కుమారుడుగా" అని సంబోధించుట ద్వారా యెహోషువ యొక్క వయస్సు అతని నాయకత్వ బాధ్యతను చూపించుటయే గాక, ఈ గొప్ప యుద్ధశూరుడు న్యాయమును ఏ రీతులలో అమలుపరచెనో బయలుపర్చబడుచున్నది. ఆకాను నిమిత్తమై తన హృదయము కనికరముతో నిండిపోయెను. ఆకానును శిక్షించవలసి వచ్చినను యెహోషువ ఒక నాయకుడుగా అతనియందు జాలి కలిగెను. "నిరంతరము దయ కలిగి ప్రేమతో మృదువుగా మసలుకొని, ఒక్క కఠినమైన మాట కూడా మాట్లాడని సున్నితమైన ఆత్మగలవారిని, తీవ్రమైన పదజాలముతో ఎన్నడూ గాయపరచని యేసును పోలిన వైఖరిని ముందుగానే చూపినట్లు యెహోషువ అక్కడ చూపిన విధానము చాలా గొప్పది. యేసు చాలా ధైర్యముగా కపట ప్రవర్తనను, వేషధారణను, అపనమ్మకమును, అన్యాయమును ఆయన బహిరంగముగా తన ఆక్షేపణను తెల్పెను. కటువైన మాటలతో ఆయనను దూషించినపుడు ఆయన స్వరము గద్గద స్వరముగా మారెను" ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 353.

**మనము చేసే ప్రతి క్రియ దేవునికి తెలుసు అని మనము తెలుసుకొనుట ద్వారా జీవితము మీద అది ఎట్టి ప్రభావమును చూపిస్తుంది? నీవు ఏవిధంగా జీవించాలో అది ఎట్లు నిన్ను ప్రభావితం చేస్తుంది?**

## మంగళవారం నవంబరు 4

## ప్రాణహాని కరమైన నిర్ణయాలు

**యెహోషువ 7:19–21 "ఆకాను ఏమి చేయాలని యెహోషువ అడుగుచున్నాడు? ఆవిధముగా బ్రతిమాలుటలో ఉన్న ప్రాముఖ్యత ఏమిటి? అతడు నేరమును ఒప్పుకొనుటను ఏవిధముగా అర్థము చేసుకొనవలెను?**

యెహోషువ ఆకానును రెండు విషయాలు చేయమని అడిగెను. మొదటగా దేవునికి మహిమను చెల్లించి ఆయనను ఘనపరచవలెను. రెండవదిగా ఏమియు దాచిపెట్టకుండా అతడు చేసిన పనిని ఒప్పుకొనవలెను. ఆకాను చేసిన నేరము ఏమిటో ఒప్పుకొనుట ద్వారా దేవునిని ఘనపరచవలెను. రెండవదిగా ఏమియు దాచి పెట్టకుండా అతడు చేసిన పనిని ఒప్పుకొనవలెను. ఆకాను చేసిన నేరము ఏమిటో ఒప్పుకొనుట ద్వారా దేవునిని మహిమపరచవలెను. ఇక్కడ ఉపయోగింపబడిన పదము (టొడాహ్) కృతజ్ఞతా స్తుతులు చెల్లించుటకు సూచనగా ఉన్నది. (కీర్తన 26:7; యెషయా 51:3; యిర్మీయా 17:26) అంతేకాకుండా పాపమును ఒప్పుకొనుట ద్వారా కూడా స్తుతులు చెల్లించవచ్చును (ఎజ్రా 10:11).

విచారమైన విషయమేమిటంటే, ఆకాను నిజమైన మారుమనస్సును పొందిన సూచనను చూపించినట్లు బైబిలు ఏ వాక్యము ద్వారా ధృవీకరించలేదు. చివరి వరకు దాగుకొని ఉండాలనే ఎదురుచూస్తున్నాడు. అతడు చూపించిన తిరస్కార పూర్వవైఖరిని బట్టి అతడు అహంకారియైన నేరగాడుగా పరిగణింపబడుటకు అర్హత సంపాదించుకున్న వానిగా కనిపించాడు. మోషే ధర్మశాస్త్రము ప్రకారము అటువంటి వారి పాపమునకు ప్రాయశ్చిత్తము కలుగదు (సంఖ్యా 13:27–3తో పోల్చి చూడుడి).

యెహోషువా 7:21లో పేర్కొనబడిన ఆకాను మాటలు, ఆదామవ్వల పతనమునకు జ్ఞాపకార్థముగా ఉన్నట్లున్నవి. ఆ చెట్టు ఆశించదగినదిగా (ఖమడ్) ఉన్నట్లు హవ్వ చూచెను (రాహ్) చివరిగా ఆ చెట్టు ఫలమును తీసుకొనెను. (లకఖహ్) (ఆది 3:6) ఆకాను తన పాపమును ఒప్పుకొనుచున్నప్పుడు అతడు ఆ దోపుడు సొమ్ములో ఒక అందమైన పై వస్త్రమును, 200 తులముల వెండిని ఒక బంగారు కమ్మిని చూచినట్లు (వాహ్) ఒప్పుకొనెను. అప్పుడు వాటిని ఆశించి వారికి చెందకూడదనే ఆలోచన దేవునికున్నదనే భావము ఆదామవ్వలో కలిగినట్లు, ఆకానుకు కూడా కలిగినట్లు అతని నిర్ణయము ద్వారా బయలుపరచెను. దేవుడు సృష్టించిన మనుష్యుల నుండి కొన్ని శ్రేష్టమైన ఐహిక సంతోషములను దూరము చేసి వారి నుండి దాచి పెట్టాలనే ఉద్దేశము దేవునికున్నట్లు, అట్టి శ్రేష్టమైన సంతోషములు, దైవత్వము కలిగిన వారికి మాత్రమే చెందుననే అభిప్రాయము కూడా దేవునికి ఉన్నట్లు అనుమానము వ్యక్తపరచబడెను.

ఇక్కడ ఉదాహరింపబడి ఆదిమ మానవ పతనముతో పాటు రాహాబు మరియు ఆకాను మధ్య ఉన్న వారి వైఖరిలోని బలమైన తేడాను ఈ వాక్యము చూపించుచున్నది (యెహోషువా 2:1–13తో పోల్చి చూడుము). ఒకామె వేగుల వారిని సైనికులకు కనబడకుండా అటక మీద దాచిపెట్టెను. రెండవ వ్యక్తి నిషేధించబడిన వస్తువులను తీసుకొని యెహోషువాకు కనబడకుండా దాచిపెట్టెను. ఒకామె ఇశ్రాయేలీయుల వేగుల వారి యెడల దయ చూపించెను. వారి విజయమునకు తోడ్పడెను. రెండవ వ్యక్తి ఇశ్రాయేలీయుల మీదికి అతని లోభత్వము వలన అపజయమును తెచ్చి పెట్టెను. ఒకామె ఇశ్రాయేలీయులతో నిబంధన చేసుకొనెను. రెండవ వ్యక్తి యెహోవా దేవునితో చేసుకున్న నిబంధనను మీరెను. రాహాబు తనను తాను మరియు ఆమె కుటుంబమును రక్షించుకొని ఇశ్రాయేలీయులలో గౌరవ ప్రదమైన పౌరులుగా పైకి వచ్చెను. ఆకాను మాత్రము తనకు, కుటుంబ సభ్యులకు మరణమును తెచ్చి పెట్టెను. అవమానమును మూటకట్టుకున్న వారికి మాదిరిగా నిలిచెను.

**దురాశ అనే పాపమును గూర్చి ఆలోచించుడి. మనకు నిజముగా ఉన్నా లేక పోయినా, దురాశకు లొంగిపోకుండా ఏవిధంగా తప్పించుకొనగలము? (లూకా 12:15తో పోల్చుడి).**

**బుధవారం** **నవంబరు 5**

## నిరీక్షణ ద్వారము

**యెహోషువ 8:1–29 చదువుడి. చాలా ఘోరమైన మన అపజయములను అవకాశములుగా దేవుడు ఏవిధముగా మార్చగలడో ఈ వృత్తాంతము ఏమి చెపుతుంది?**

........................................................................................................

ఇశ్రాయేలీయుల యొక్క తొలి అపజయమును ఒక వ్యూహరచనలో కొన్ని మార్పులు చేయుట ద్వారా ఇశ్రాయేలీయులనే అనుకూలముగా మార్చివేయుటకు అనగా ఆకోరు లోయను (హీబ్రూ పదము యొక్క భావము శ్రమ, కష్టమును సూచించును) నిరీక్షణ ద్వారముగా దాని రూపమునే దేవుడు మార్చివేసెను (హోషేయ 2:15తో పోల్చి చూడుడి) ఇశ్రాయేలీయుల మీద హాయి ప్రజలకు మొదట వచ్చిన విజయమును బట్టి వారి ఆత్మ విశ్వాసము పెరిగి ఇశ్రాయేలు ప్రజలకు మీద దాడి చేసి హాయి పట్టణము నుండి వారిని యుద్ధ తంత్రములను మార్చుకొని భయపడి నటించి పారిపోయినట్లు హాయి పట్టణమునుండి పరుగెత్తిరి. అంతట హాయి సైన్యము, ప్రజలు ఇశ్రాయేలీయుల వెనుక వెంబడించి వారిని తరిమిరి. ఆ విధముగా హాయి పట్టణము కాళీగా మారినపుడు, పట్టణము వెనుక పొంచియున్న ఇశ్రాయేలు సైన్యము 30 వేల మంది వరకు పట్టణములోనికి చొరబడి దానికి నిప్పు పెట్టి కాల్చిరి. (యెహోషువ 8:4) యెహోషువ 8:7 ప్రకారము ఇశ్రాయేలీయులు వేసుకున్న యుద్ధ తంత్రమును బట్టి కాదు గాని దేవుడే స్వయముగా వారికి విజయమును అనుగ్రహించెను. ఇశ్రాయేలీయులు హాయి పట్టణము మీద సాగించిన యుద్ధ వివరాలు యెహోషువ గ్రంథములో ఒక అధ్యాయమంతా వివరించినప్పటికి అంతిమముగా ఆ విజయము ఇశ్రాయేలు సైన్యము సాధించినది కాకుండా దానిని దేవుడు వారికి ఒక వరముగా ఇచ్చిన విజయమని వాక్యము సెలవిచ్చెను.

యెహోషువ 8:2లో యుద్ధమునకు సంబంధించిన వివరాలు ఇచ్చిన తరువాత కూడా ఆ అధ్యాయమంతయు కూడా దేవుడు మాట్లాడుతున్నాడు. ఆయనే యుద్ధము జరుగుచున్న తీరు తెన్నులను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పెను. అప్పటి వరకు ఏ క్షణములో ఏమి సంభవించునో తెలియని పరిస్థితులుండగా, తరువాత ఇశ్రాయేలీయుల సైన్యమునకు విజయము దక్కినదని తెలిసెను.

యెహోషువ చేతిలో ఉన్న యుద్ధ పరికరము ఒక కొడవలి వంటి ఖడ్గము లేక వెనుకకు వంగిన కత్తి మాత్రమే. వారి యొద్ద ఈటెలు బళ్ళెములు లేవు అయితే ఖడ్గము యెహోషువ చేతిలో చిహ్నముగా ఉండుట గాక అది దేవుని యొక్క సార్వభౌమాధికారమునకు చిహ్నముగా కూడా ఉన్నది. యుద్ధమును ఆరంభించమని కొడవలి వంటి ఖడ్గము హాయి పట్టణములోనికి ప్రవేశించి దానిని ముట్టడి వేసి కాల్చి వేసెను. యెహోషువ చూపించిన ఆ చిహ్నము మోషే ఎఱ్ఱ సముద్రమును ఇశ్రాయేలీయులు దాటినపుడు చూపించిన దండమును పోలియున్నది. మోషే నాయకత్వ లక్షణాల నుండి యెహోషువ నేర్చుకొనెను. (నిర్గమ 14:16) అమాలేకీయులతో చేసిన యుద్ధములో కూడా యెహోషువా నేర్చుకొనెను (నిర్గమ 17:11-13). ఆ యుద్ధములో యెహోషువా తానే స్వయముగా యుద్ధమును నడిపించెను.

ఈసారి కంటికి కనిపించే రీతిలో అద్భుతముగా దేవుడు కలుగజేసుకున్నట్లు కనిపించలేదు. అయినా హాయి పట్టణము మీద ఇశ్రాయేలీయులు సాధించిన విజయము ఐగుప్తీయుల మీద మొదటి తరము వారు పొందిన విజయము, యెరికో మీద సాధించిన

విజయముతో పోలిస్తే, హాయి మీద కలిగిన విజయము తక్కువది కాదు. ఇది దేవుని శక్తి వలన లభించిన విజయమే. దీనంతటికి దేవుని మాట అచంచల విశ్వాసము వలన యెహోషువ విజయము సాధించెను. ఆ నియమము నేటి దేవుని ప్రజలకు కూడా వర్తించును.

## గురువారం నవంబరు 6

## దేవుని యొక్క శక్తికి ఒక సాక్ష్యము

విగ్రహారాధన చేసే అన్యమత దేశములకు నిజ దేవుని గూర్చి తెలుసుకొని, ఆయనను ఆరాధించే అవకాశమును దేవుడు వారికి కూడా కలుగజేసెననియు, వారు వారి చెడు మార్గాలను విడిచి ఆయన తట్టు తిరిగిన యెడల వారిని కూడా దేవుడు ఆశీర్వదిస్తాడని మనము చదువుకొనియున్నాము (5వ పాఠము చూడుడి) అయితే అన్యదేశములు దేవుని పిలుపును తిరస్కరించుట చేత వారు అంతిమముగా దేవుని యొక్క తీర్పును ఎందుర్కొనవలసి వచ్చెను.

**యెహోషువ 7:6-9 చదువుడి. ఇశ్రాయేలీయులకు ఎదురైన ఆపదను బట్టి యెహోషువ ఏవిధముగా ప్రలాపించెనో ఈ వాక్యములు మనకు తెలియజేయుచున్నవి. ముఖ్యముగా యెహోషువా 7:9 మీద మీ దృష్టిని పెట్టండి. తన మాటలలో వేదాంతపరమైన ఏ ముఖ్యమైన నియమమును అతని మాటలలో కనుగొనగలము?**

.................................................................................................

ఇశ్రాయేలీయులు ఐగుప్తు విడిచి పెట్టిన తరువాత వారికి ఎదురైన కొన్ని కష్ట సమయాలలో వారు వ్యక్తపరచిన భావాలవంటివే యెహోషువా కూడా ఈ సందర్భముగా వ్యక్తపరచుచున్నాడు. "ఇశ్రాయేలీయులు మేము మాంసము వండుకొను కుండల యొద్ద కూర్చుండి తృప్తిగా ఆహారము తినునప్పుడు యెహోవా చేతి వలన ఏల చావకపోతిమి? ఈ సర్వసమాజమును ఆకలిచేత చంపుటకు ఈ అరణ్యములోనికి మమ్మును అక్కడి నుండి తోడుకొని వచ్చితివని వారితో మాట్లాడిరి".

అయితే ఇప్పుడు యెహోషువ ఈ విధముగా ప్రార్థించాడు. "అయ్యో ప్రభువా యెహోవా మమ్మును నశింపచేయునట్లు అమోరీయుల చేతికి మమ్మును అప్పగించుటకు ఈ జనులను ఈ యొర్దాను నీవెందుకు దాటించితివి? మేము యొర్దాను అవతల నివసించుట మేలు" (యెహోషువ 7:7).

వారు ఎదుర్కొనిన అపజయము ద్వారా దేవుని నామమునకు కలుగు అపకీర్తిని గూర్చి నష్టమును గూర్చి యెహోషువ తన బాధను తెలియజేయుచున్నాడు. "కనానీయులును ఈ దేశ నివాసులందరును విని, మమ్మును చుట్టుకొని మా పేరు భూమి మీద నుండకుండ తుడిచి వేసిన ఘనమైన నీ నామమును గూర్చి నీవేమి చేయుదువని ప్రార్థింపగా (యెహోషువా 7:9).

ఈ వాక్యము భాగములన్నియు కూడా, ఇశ్రాయేలీయుల యెడల దేవునికున్న లక్ష్యమును గూర్చి, వారు అనుసరించవలసిన విధానములను గురించి మాట్లాడుచున్నవి. దేవుడు తన

ప్రజలకు ఎంత గొప్ప కార్యక్రములు చేయుచున్నాడు అనే విషయమును అన్యదేశములు చూచి ఇశ్రాయేలీయుల దేవుని గూర్చి గొప్పగా తలంచే విధముగా దేవుడు పనిచేయుచున్నాడు. ఇశ్రాయేలు ప్రజలు యుద్ధములో సాధించిన విజయములను చూచి రాహాబు వంటి వారు నిజ దేవుని గూర్చి తెలుసుకొని మేలులను పొందుకున్నారు. అదే సమయములో కొందరు అక్కడ జరిగిన అపజయములను చూచి, దేవుడు ఎంత బలహీనుడో ఆయన వలన ఏమియు సాధ్యము కాదనే దృక్పథమును కలిగియున్నారు.(సంఖ్యా 14:16; ద్వితియో 9:28 చూడుడి) అటువంటి వ్యతిరేక పరిస్థితుల వలననే కనానీయులు ధైర్యము తెచ్చుకొని ఇశ్రాయేలను తరిమి వేయాలనే సంకల్పముతో పోరాడారు.

వేరొక మాటలో చెప్పాలంటే హెబ్రీయులు కానాను దేశమును స్వాధీనపరచుకొనే క్రమములో అనేకమైన గొప్ప కార్యములు, నియమములు చోటు చేసుకున్నవి. ముఖ్యముగా దేవుని నామమునకు ఘనతను మహిమను తెచ్చు విషయాలు సంభవించినపుడు అన్యదేశపు ప్రజలు ఇశ్రాయేలీయులతో పాటు ఒక నిరీక్షణ కలుగుతుంది.

**ద్వితియో 4:5-9 చదువుడి. ఇశ్రాయేలీయులు ఆ కాలము నాటి ప్రపంచమునకు సాక్షులుగా ఉన్నట్లు నేడు మన ప్రపంచమునకు సెవెంతు డే ఎడ్వంటిస్టు క్రైస్తవ సంఘ సభ్యులముగా మన సాక్ష్యము ఏవిధముగా ఉన్నది? ఈ రెండింటి మధ్య సమాంతరముగా ఉన్న విషయాలు ఏమైనా ఉన్నాయా?**

## శుక్రవారం నవంబరు 7

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలులో నుండి “యెరికో పట్టణము కూలిపోయెను” పుటలు 493-498 చదువుడి.

‘ఆకాను యొక్క పతనమునకు మరణకరమైన పాపము కారణమైంది. ఈ పాపము అతనిని సర్వ నాశనమువైపు నడిపించెను. ఆ పాపమునకు కారణము పాపము అతనిని సర్వనాశనము వైపు నడిపించెను. ఆ పాపమునకు కారణము దురాశ అన్ని పాపములకన్నా ఈ దురాశ అనే పాపము అతని సామాన్యముగా అందరిలోను ఉండేది మరియు దానిని చాలా స్వల్పమైనదిగా పరిగణిస్తారు.

ఆకాను తన నేరమును గ్రహించాడు. ఒప్పుకున్నాడు. అయితే అతడు చేసిన నేరమును ఒప్పుకొనుటకు చాలా ఆలస్యము చేయుట వలన శిక్షకు గురికాబడెను. అతడు నేరము ఒప్పుకున్నా లేకున్నా అది అతనికి అనుకూలముగా మారవచ్చునేమో, అదే దురుద్దేశముతో నేరము ఒప్పుకొనుటకు కొంత కాలయాపన చేసెను. హాయి పట్టణమునుండి ఇశ్రాయేలు సైన్యము ఓడిపోయి తిరిగి రావడమును ఆకాను చూచెను. అప్పుడే ఆకాను తన పాపమును ఒప్పుకొని యుంటే అతనిలో నిజమైన మారుమనస్సు, పశ్చాత్తాపము కలిగినదనే రుజువు చూపించగలిగేవాడు. అయితే అతడు ఏమీ ఎరగనట్లు, నేరమేమియు చేయనట్లు నెమ్మదిగా ఉంటున్నాడు. గొప్ప నేరము జరిగి పోయినదని చేసిన ప్రకటనను విన్నాడు. అయితే అతని

పెదవులకు ముద్ర వేయబడినట్లు తన నోరు విప్పలేదు. అతట గంభీరమైన విచారణ ఆరంభమైంది.. ఆ విచారణలో అతని గోత్రము పిలువబడినపుడు, భయముతో అతని హృదయము ఏవిధముగా తల్లడిల్లిపోయింది. అటు తరువాత అతని కుటుంబము పేరు పిలువబడెను. అప్పటికి కూడా తాను చేసిన పాపమును ఒప్పుకొనుటకు ముందుకు రాలేదు. చివరికి దేవుని యొక్క వ్రేలు అతని మీదికి వచ్చినపుడు, పాపమును కప్పిపుచ్చుకొనలేకపోయెను. ఎంత తరచుగా అటువంటి తప్పులను ఒప్పుకొనుట జరుగుతుంది. చేసిన తప్పులను ఎందరు ఒప్పుకొనుచున్నారు? కొన్ని వాస్తవాలను నిరూపించిన తరువాత ఆ తప్పును ఒప్పుకొనుట ఒక ఎత్తైతే దేవునికి  మనకు తెలిసిన పాపములను ఒప్పుకొనుట వేరొక విషయము. ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉన్నవి. శిక్షణను తప్పించుకొనే అవకాశము ఆకానుకున్నా, అతడు తాను చేసిన నేరాన్ని ఒప్పుకొనేవాడు కాదు. అయితే అతడు తన తప్పును ఒప్పుకొనవలసి వచ్చింది. కాబట్టి ఒప్పుకున్నాడు. అలాంటి ఒప్పుకోలు, తాను అనుభవించబోయే శిక్షకు అర్హుడే అని సమర్ధించుటకు మాత్రమే ఉపయోగపడుతుంది గాని క్షమా భిక్ష లభించదు. అతనిలో నిజమైన పశ్చాత్తాపము లేదు. లక్ష్యములో మార్పులేదు. పాపమంటే అతనిలో అసహ్యములేదు – ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 496–498.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పదియవ ఆజ్ఞలో ఉన్న అర్ధము ఏమిటి? (నిర్గమ 20:17) వ్యాపార ప్రచారములు విరివిగా సాగుచున్న ఈ ప్రపంచములో ఆ అర్ధమును ఏవిధంగా తీసుకోవాలి? అవసరమునకును, కావాలనే కోరికకు మధ్య ఉన్నా తేడాలు ఎట్లు సమర్ధించాలి?
2. దానియేలు 9:4–19లో ఉన్న దానియేలు ప్రార్ధన చదువుడి. ఇశ్రాయేలీయులు చేసిన పాపాలన్నిటిని దానియేలు ఒప్పుకుంటూ "మేము ఈ పాపము చేసితిమి" అని చెప్పుచున్నపుడు దానియేలు స్వయముగా ఆ పాపాలు చేసియున్నాడా?
3. గురువారం పాఠము చివరలో పేర్కొనబడిన ప్రశ్నను గూర్చి ఆలోచించుడి. ఇశ్రాయేలీయుల చుట్టు ప్రక్కలున్న అన్య దేశాలకు సాక్షులుగా ఉండుటకు వీలుగా వారు అన్ని నియమాలకు తీర్పులకు ఎందువలన విధేయలుగా ఉన్నారు? దేవుడిచ్చిన అన్ని నియమాలను అనుసరించి జీవించినచో, ఇతరులకు మన సాక్ష్యము ఇంకా ఎంత ఎక్కువ ఉపయుక్తముగా ఉండెడిది?

❊✶❊